
06-02-2025
గురువారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 144 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



2 లో

# కుంభమేళలో మోడీ స్నానం

- 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే'
- ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించిన ప్రధాని నరేంద్ర మోడీ


ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మంది ఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.

# ఢిల్లీలో ప్రశాంతంగా పోలింగ్

**శాసనసభ ఎన్నికల్లో 57.70 శాతం వోట్లు పోలు**



2 లో



ఢిల్లీలోని మొత్తం 70 నియోజకవర్గాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలైంది. సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం, సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీలో అర్హులైన వోటర్లు సుమార కోటి 56 లక్షల మంది ఉన్నారు. అత్యధికంగా ఈశాన్య జిల్లాలో 63.83 శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా న్యూఢిల్లీ జిల్లాలో 54.37 శాతం నమోదైంది. ఇతర నియోజకవర్గాల్లో ముస్తఫాబాద్‌లో అత్యధికంగా 66.68 శాతం, కరోల్ బాగ్‌లో అత్యల్పంగా 47.40 శాతం నమోదైంది. షాహ్‌దారాలో 61.35 శాతం, నైరుతి ఢిల్లీలో 58.05 శాతం, ఉత్తర ఢిల్లీలో 57.24 శాతం, మధ్య ఢిల్లీలో 55.24 శాతం, ఆగ్నేయ ఢిల్లీలో 53.77 శాతం వోట్లు పోలయ్యాయని ఇసి డేటా తెలియజేసింది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 13766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం అభ్యర్థుల సంఖ్య 699. క్రితం సారి 2020లో నిర్వహించిన ఎన్నికల్లో ఢిల్లీలో 62.59 శాతం మంది వోటర్లు తమ వోటు హక్కు వినియోగించుకున్నారు.



## 'ఢిల్లీ' పీఠం బీజేపీదే.. ఆప్ కు నిరాశే...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ లో ఆప్ పై బీజేపీ స్పష్టమైన ఆధిక్యం కనబరిచింది. కాంగ్రెస్ ఆశలు ఈ సారి కూడా నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్ కంటే బీజేపీదే పైచేయి అవుతుందని చాలా ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరి 8న కౌంటింగ్ అనంతరం ఎన్నికల సంఘం అధికారిక ఫలితాలను ప్రకటించనుంది. ఓటు వేసిన తర్వాత ఓటర్లు బయటకు వచ్చినప్పుడు వారి ఇంటర్వ్యూల ఆధారంగా ఎన్నికల సర్వే సంస్థలు చేసే అంచనాలను ఎగ్జిట్ పోల్స్ అంటారు.

**ఎగ్జిట్ పోల్స్ అంచనాలు**

- 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 35 నుంచి 40 సీట్లు, ఆప్ కు 32 నుంచి 37 సీట్లు వస్తాయని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. కాంగ్రెస్ కు 01 సీట్లు వస్తాయని సర్వే తెలిపింది.
- పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ ఎన్డీయేకు 51 నుంచి 60 సీట్లు వస్తాయని, ఆప్ కు 1019 సీట్లు మాత్రమే వస్తాయని తెలిపింది. కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోతుందని పేర్కొంది.
- పీపుల్స్ ఇన్ సైట్ ఎగ్జిట్ పోల్ ప్రకారం బీజేపీకి 40 నుంచి 44 సీట్లు, ఆప్ కు 25 నుంచి 29 సీట్లు, కాంగ్రెస్ కు 01 సీట్లు వచ్చే అవకాశం ఉంది.
- పిమార్క్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 3949 సీట్లు, ఆప్ కు 21 31 సీట్లు, కాంగ్రెస్ కు 01 సీట్లు వస్తాయని అంచనా వేసింది.
- బీజేపీకి 3945, ఆప్ కు 2231, కాంగ్రెస్ కు 02 సీట్లు వస్తాయని జేవీసీ ఎగ్జిట్ పోల్ తెలిపింది.

# హెటిరో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి అనిత



**జయభేరి, విశాఖపట్నం:**

విశాఖపట్నం కేర్ హస్పటల్ లో చికిత్స పొందుతున్న హెటిరో ప్రమాద క్షతగాత్రులను హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ హెటిరో పరిశ్రమలో సోడియం హైపో క్లోరైడ్ గ్యాస్ లీకైన ఘటనలో 12 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన విశాఖలోని కేర్ ఆసుపత్రికి తరలించారు. వీరి ఆరోగ్యం నిలకడగా ఉంది. బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చికిత్స అందించాలని సూచించాను. పరిశ్రమలలో భద్రత, పొల్యూషన్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. భద్రత విషయంలో హెటిరో పరిశ్రమలో

...మిగతాది 2 లో

# ముగ్గురి ప్రాణాలు బలిగొన్న సెల్లార్



2 లో

ఎల్బీనగర్ లోని ఓ సెల్లార్ తవ్వకాల్లో అపశృతి దొర్లింది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుండి మట్టిదిబ్బలు కూలి ముగ్గురు మృతి చెందారు. పోలీసులు, స్థానికులు, ఫైర్ సిబ్బంది మృతదేహాలను వెలికితీసారు. మట్టి దిబ్బలు కుప్పకూలి ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఓ భవనం సెల్లార్ తవ్వకాల్లో మట్టి దిబ్బలు కూలటంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం మల్లు పల్లి గ్రామం ఓకే కుటుంబానికి చెందిన ముగ్గురు కూలీలు వీరయ్య(50), రాము(20), శ్రీనివాస్(19) గుర్తించారు. మరో కార్మికుడు బిక్షపతి(33) తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.




# 58: 42 వాటానే.. తేల్చి చెప్పిన కేంద్రం

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ

...మిగతాది 2 లో

ప్రభాత జయభేరి

# వ్యవస్థలలో పెరుగుతున్న లేకితనం

"లంచం ఇవ్వండయ్యా.. దాని వల్ల కాని పని అంటూ మన దేశంలో ఉండదు.." అతడు సినిమాలో సిబిఐ అధికారి ఆంజనేయ ప్రసాద్ తన సిబ్బందికి చేసే సూచన. ఆ సినిమాలో బ్యాంకులో పని కోసం సిబిఐ అధికారులు లంచాలు ఇస్తారు. అది చూసేందుకు విచిత్రంగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. అది అంత విచిత్రంగా కనిపించదు. ఉదయాన్నే పేపర్ తిరిగేస్తుండగా.. నాక్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ అడ్డదారులు తొక్కింది.. నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపింది.. ఈ విషయం సిబిఐ అధికారులతో తెలియడంతో వారు రంగంలోకి దిగారు" ఇదీ ఆ వార్త సారాంశం.



రేటింగ్ కోసం నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపడం ఉత్తరాది రాష్ట్రాలలో యూనివర్సిటీలు చేస్తుంటాయి. దక్షిణాది రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ఇందులో పోటీ పడుతున్నాయి. ఈ యూనివర్సిటీలు నిర్వహించే వారికి రాజకీయ నేపథ్యం ఉండడం.. రాజకీయాలలో వారు ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వ భూములను ఆక్రమించడం.. చివరికి చెరువులను సైతం వదిలి పెట్టకపోవడం.. అడ్డగోలుగా భవనాలు నిర్మించి విద్యా వ్యాపారం చేయడం.. ప్రభుత్వాలు కూడా వీరికి సహకరించడంతో.. వ్యవస్థ వీరిని ఏమీ చేయలేకపోతోంది. కేఎల్ యూనివర్సిటీలో జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది మాత్రమే.. రాని సంఘటనలు చాలానే ఉన్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండానే యూనివర్సిటీలు నిర్వహిస్తున్న వీరు.. నాక్ అధికారులను మచ్చిక చేసుకోవడానికి ఎన్నో మోసాలు చేస్తున్నారు..గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో కేఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ కొనసాగుతోంది. దీనికి రేటింగ్ కోసం నాక్ అధికారులకు ముడుపులు ఇచ్చారట. నాక్ పరిశీలన బృందానికి బంగారు నాణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు లంచం గా ఇచ్చారట. ఈ విషయం సిబిఐ అధికారులకు తెలియడంతో దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించింది. గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ఏ++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్టచెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.ఈ సోదాలలో 37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు, ఒక ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారట. కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ చెందిన జెపి సారధి వర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, నాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్, పలువురిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.. ఇలాంటి తప్పుడు రేటింగ్స్ తెచ్చుకొని.. లేనిపోని ప్రచారం చేసి.. విద్యార్థుల దగ్గర కేఎల్ యూనివర్సిటీ లక్షలలో ఫీజులు వసూలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కావడంతో..నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపిందని.. సిబిఐ తన అభియోగ పత్రంలో పేర్కొంది. గతంలో ఈ యూనివర్సిటీ పై చాలావరకు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ యాజమాన్యం వాటిని అత్యంత సమర్థవంతంగా తొక్కి పెట్టింది. మరి ఇప్పుడు సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

## కుంభమేళలో మోడీ స్నానం



✍ జయభేరి, లక్నో, ఫిబ్రవరి 5:

అతిపెద్ద ఆధ్మాత్మిక కార్యక్రమం మహాకుంభమేళాకు ఒక భారతదేశం నుంచే కాక.. ప్రపంచ వ్యాప్తంగా నలు దిక్కుల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. సంగమ్ వద్ద బోట్ ఆయన విహారించారు. ప్రధాని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. అనంతరం నదిలోకి దిగి గంగాదేవి ప్రార్థన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ప్రధానితో ఉన్నారు. ముందు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయంలో దిగిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ నుంచి అరైల్ ఘాట్‌కు వచ్చారు. ఘాట్ నుంచి పడవలో మహాకుంభమేళా జరుగుతోన్న స్థలానికి వచ్చారు. పుణ్యస్నానం, ప్రత్యేక పూజల అనంతరం సాధు సంతులతో ప్రధాని మోదీ భేటీ కానున్నారు. మహాకుంభ మేళా ఏర్పాట్లపై ప్రధాని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయాగ్ రాజ్‌లో గత నెల 13వ తేదీన మహాకుంభమేళా ప్రారంభమైంది. కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ఒక్క భారతదేశమే కాకుండా ఇతర దేశాల నుంచి కుంభమేళాకు వచ్చి పవిత్ర స్నానాలు చేస్తున్నారు. మహాకుంభ మేళా ఇంకా 20 రోజుల పాటు కొనసాగనుంది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు కుంభమేళా జరగనుంది. బుధవారం ఉదయం 8 గంటల వరకు 39 కోట్లకు పైగా భక్తులు గంగా, యమునా, ఆధ్మాత్మిక సరస్వతి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.ప్రస్తుతం, మహా కుంభమేళా 24వ రోజు కొనసాగుతోంది. ఈ కుంభమేళాలో పాల్గొనేందుకు భక్తులు పోటేత్తి వస్తున్నారు.. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం వద్ద కోట్లాది భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 39 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేసినట్లు యూపీ అధికారులు తెలిపారు. కాగా.. ఈ రోజు ఉదయం 37 లక్షల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అందులో 10 లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు తెలిపారు. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి రోజున ముగియనుంది. 45 రోజులపాటు సాగే ఈ కుంభ మేళాలకు దాదాపు 50 కోట్ల మంది హాజరవుతారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు తగ్గట్లుగానే భక్తులును దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేసింది. ప్రధాని మోదీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోదీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.



## ఢిల్లీలో ప్రశాంతంగా పోలింగ్

■ శాసనసభ ఎన్నికల్లో57.70 శాతం వోట్లు పోలు

✍ జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి5:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగుతోంది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ మొదలైంది. తొలి గంటలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అనంతరం ఎక్స్ తన భావాలను వ్యక్తం చేశారు రాహుల్‌గాంధీఇవాళ ఓటు వేయడానికి మీరందరూ వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు మీరు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుందని మనసులోని మాట వెల్లడించారు.

రాజ్యాంగాన్ని బలోపేతం చేస్తుందని, ఢిల్లీని తిరిగి ప్రగతి పథంలో నడిపిస్తుందని ప్రస్తావించారు. ఓటు వేసేటప్పుడు కలుషితమైన గాలి, మురికి నీరు, పాడైన రోడ్లకు బాధ్యులు ఎవరో గుర్తుంచుకోవాలని సున్నితంగా ఆమ్ ఆద్మీ పార్టీపై సెటైర్లు వేశారు. స్వచ్ఛ రాజకీయాలు చేస్తామని చెప్పి ఢిల్లీలో అతిపెద్ద కుంభకోణం చేసిందెవరు? అంటూ ప్రశ్నించారు. గడిచిన పదేళ్లు ఏఏపీలో ఢిల్లీలో అధికారంలో ఉంది. ఈ క్రమంలో వాటిపై ప్రస్తావించారన్నది కాంగ్రెస్ నేతల మాటఅటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా రియాక్ట్ అయ్యారు. ఢిల్లీ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

మీ ఓటు ఢిల్లీలో మార్పుకు ప్రతీక అని రాసుకొచ్చారు. ఢిల్లీ మునుపటి మాదిరిలా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే, పని చేసిన వారిని ఎన్నుకోవాలన్నారుతప్పుడు వాగ్దానాలు చేసి మిమ్మల్ని మోసం చేయలేదన్నారు. పాడైన రోడ్లు, మురికి నీరు, కలుషిత గాలి కోసం ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా కేవలం సాకులు చెప్పేవారు ఈవీఎం బటన్‌ను నొక్కే ముందు మీ గురించి ఎంత శ్రద్ధ వహిస్తారో ఆలోచించాలన్నారు.కేవలం కుస్తీ పట్టి అధికారాన్ని నిలబెట్టుకోవాలనుకునే వారు మీ ఓటుకు అర్హులు కారని పేర్కొన్నారు. సోదరభావం, సామరస్యం, శ్రేయస్సు అందరితో కూడిన అభివృద్ధి చాలా ముఖ్యమైనవి రాసుకొచ్చారు. ఢిల్లీని ప్రగతి పథంలో నడిపించిన వారినే ఎన్నుకోవాలన్నారు. ఈ ప్రజాస్వామ్య ఉత్సవానికి మిమ్మల్ని స్వాగతించాలని, ఓటింగ్‌లో పాల్గొనాలని యువతను, ముఖ్యంగా మొదటిసారి ఓటర్లను అభ్యర్థించారు.మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా రియాక్ట్ అయ్యింది. బీజేపీ ప్రజల ఓటు హక్కును హరిస్తోందని రాసుకొచ్చింది. ఓటింగ్‌లో పాలుపంచుకోలేని విధంగా ఢిల్లీలో అమాయక ప్రజల చేతి వేళ్లపై బీజేపీ సిరా వేస్తోందన్నారు. ఈ విధంగా బీజేపీ.. పౌరుల ఓటు హక్కును, పౌరుడిగా ఉండడాన్ని హరిస్తోందన్నారు. ఇదంతా ఢిల్లీ పోలీసులు, ఎన్నికల సంఘం సమక్షంలో జరుగుతున్నా ఇద్దరు మౌనంగా ఉన్నారని ప్రస్తావించింది.హస్తిన పీఠానికి దాదాపు మూడు దశాబ్దాలుగా దూరమైంది బీజేపీ. ఈసారి ఎలాగైనా ఢిల్లీ కుర్చీని దక్కించుకోవాలని ఉవ్విల్లూరుతోంది. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతోంది. దశాబ్దంపాటు అధికారంలో ఉన్న ఏఏపీ, ఎన్ని వివాదాలు ఎదురైనా మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని కుండబద్దలు కొడుతోంది. కాంగ్రెస్ పార్టీ దశాబ్ద కాలంగా హస్తిన పీఠానికి దూరమైంది. సింపుల్‌గా చెప్పాలంటే గడిచిన కొన్నేళ్లు అక్కడి కుర్చీ జాతీయ పార్టీలకు అందని దాక్షగానే మిగిలింది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ముగ్గురి ప్రాణాలు బలిగొన్న సెల్లార్

ప్రాథమిక వివరాల ప్రకారం.... ఓ భవన నిర్మాణానికి సంబంధించి సెల్లార్ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ పలువురు కార్మికులు పని చేస్తున్నారు. మట్టిని తవ్వుతుండగా.... మట్టి దిబ్బలు ఒక్కసారిగి కుప్పకూలాయి. దీంతో ముగ్గురు కార్మికులు స్పాట్ లోనే చనిపోయారు. మట్టి దిబ్బలను తొలగించి వారి మృత దేహాలను బయటికి వెలికి తీశారు. వీరంతా కూడా ఖమ్మం జిల్లా కు చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

ఎల్బీనగర్ లో సెల్లార్ లో మట్టి దిబ్బలు కూలీ ముగ్గురు మృతి చెందిన ఘటన స్థలాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు, జిహెచ్ ఎంసి అధికారులతో మాట్లాడి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. మృతులకు 25 లక్షల చొప్పున.. గాయపడ్డ వారికి పది లక్షలు చొప్పున ఎక్స్ షియా బిల్డర్ ఇవ్వాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఘటనపై ఎల్బీనగర్ మున్సిపల్ జెడ్ సి హేమంత్ పటిల్ వివరణ ఇచ్చారు. ఎల్బీనగర్లోని ఈ సైట్ కు సెల్లార్ ప్లస్ నాలుగు అంతస్తులకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ నుండి అనుమతులు పొందారు. లేబర్ సేఫ్టీ ప్రికాషన్స్ పాటించకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది.



**బాధిత కుటుంబాలకు సహకారం అందించాలి.. మధుయాష్కీ గౌడ్**

స్థల యజమాని, బిల్డర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులను మధుయాష్కీ గౌడ్ ఆదేశించారు. సెల్లార్ కూలి ముగ్గురు కూలీలు మరణించిన వార్తతెలిసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఢిల్లీలో ఉన్న ఆయన జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇష్టం వచ్చినట్లుగా సెల్లార్లు తవ్వి కూలీల జీవితాలతో చలగాటమాడుతారా? నిబంధనలు, ముందస్తు రక్షణ చర్యలు చేపట్టకుండా సెల్లార్ తవ్వకాలకు ఎలా అనుమతిస్తారని అధికారులను కనీస పర్యవేక్షణ ఉండదా? ప్రశ్నించారు. అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతుంటే మైనింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముగ్గురు మరణానికి, ఒక వ్యక్తి గాయపడడానికి కారణమైన స్థల యజమానులు, బిల్డర్ పై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అసలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇలా నిబంధనలు పాటించకుండా, ముందస్తు రక్షణ చర్యలు లేకుండా ఎక్కడెక్కడ సెల్లాలు తొవ్వుతున్నారో వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరుగకంటే ముందే.. నిబంధన ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టే నిర్మాణదారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎల్బీనగర్ ఘటనలో మృతి చెందిన వీరయ్య, వాసు, రాములు కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా మంత్రితో పాటు కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. కాగా మధుయాష్కీ సూచనల మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆల వెంకటరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలలో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిక్షపతిని పరామర్శించి.. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడం జరిగింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాల సహకారం అందించేలా అధికారులతోనూ మాట్లాడడం జరిగింది.

## 58: 42 వాటానే..

ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది.కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు. అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి.చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.


## క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి

సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండడం వలన సమావేశం నిర్వహించలేకపోయాము. త్వరలో పరిశ్రమలో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. పరిశ్రమల్లో భద్రత పై హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తాం. ప్రమాదం జరిగిన తరువాత సహాయక చర్యలు వెంటనే చేపట్టే విధంగా పరిశ్రమలు సిద్ధంగా ఉండాలి. కె జి హెచ్ ఘటన లో రౌడీ షీటర్ ను అరెస్టు చేసాం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. కె జి హెచ్ ను త్వరలో సందర్శించి భద్రత పై సమీక్షిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మరింత నిఘా పెంచేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేశించాము. రౌడీ షీటర్ లు కదలికలపై దృష్టి పెట్టాము. గంజాయి పై ఉక్కు పదం మోపుతున్నాము. డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నాము. గంజాయి తీసుకున్న, సరఫరా చేస్తున్న కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# డబ్బుసంచులతో వస్తున్న వారిని నమ్మకండి

- టీచర్ల గొంతుకగా పనిచేస్తా
- ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 05 :




టీచర్ ఉద్యోగంలో ప్రవేశించినప్పటి నుండి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పని చేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్నారని,వారిని నిలువరిద్దామన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీ లు గా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. గత 36 సంవత్సరాలుగా నేను పూర్తిగా ఉపాద్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నానన్నారు. ఉపాద్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీపీటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపి రెడ్డి, టివిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్,జిల్లా కార్యదర్శి రాంచంద్రం, సీనియర్ నాయకులు రాంచంద్రం, రాజులు, జోన్ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# బెల్ట్ షాపుల నిర్మూలన ఎక్కడ..?



- బార్లని తలపిస్తున్న పర్మిట్ రూములు
- మద్యపానానికి బానిసగా మారుతున్న యువత
- ప్రభుత్వం మద్యం అమ్మకాల మీద నియంత్రణ చేపట్టాలి
- పంజాల అశోక్ గౌడ్

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 05 :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలో గల గ్రామలలో బెల్ట్ షాపులు నియంత్రించాలి అని ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కి బీజేపీ ఆద్వర్యంలో రెఫరెండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 మోసాలు 66 అబద్ధాలలో ఒకటి అయిన బెల్ట్ షాపులు నియంత్రణ అని చెప్పి నేటికీ 13నేలలు అయిన గ్రామలలో బెల్ట్ షాపులు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆనాడు రేవంత్ రెడ్డి మాట్లడుతు మేము అదికారంలోకి వస్తె బెల్ట్ షాపులు నియంత్రిస్తాం అని మాకు ప్రజల ప్రాణాలు ముఖ్యం అని బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి మాకు ఆదాయం ముఖ్యం కాదని తెల్పండం జరిగింది కాని ఎలాంటి



చర్యలు తీసుకోలేదు అదేవిధంగా అనాటి ములుగు ఎంఎల్ఏ సీతక్క ఇనాటి మంత్రివర్యులు సీతక్క ఆనాడు అసెంబ్లీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ అధ్యక్ష గ్రామలలో పగటి పూట వెళ్లాం అంటెనే భయం వేస్తుంది అని బెల్ట్ షాపుల సమయపాలన సాయంత్రం 5నుండి 10 వరకు పెట్టాలని మాట్లాడడం జరిగింది కాని ఇప్పుడు అధికారం మీ కాంగ్రెస్ పార్టీ ది ఏ కాద మీకు నిజంగా మహిళల మీద ప్రేమ వుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలియజేసి మీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం బెల్ట్ షాపులు నియంత్రించాలని డిమాండ్ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, సత్యం,శాతం స్వామి,కూర స్వామి ,భీం కూమర్,చాకలి రాజు, నరసింహ రెడ్డి,అనిల్, ప్రసాద్,మహెష్,గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

---

# బిజెపికి దమ్ముంటే దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలి

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డి

జయభేరి, గజ్వేల్ ఫిబ్రవరి 05 :



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.మరి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఎందుకు సిద్ధం కావాలి. రాష్ట్రంలో బీసీలు ఎస్సీ ఎస్టీలు మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నదే రేవంత్ రెడ్డి లక్ష్యం అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణకు నివేదిక పెట్టి ఆమోదించడం చారిత్రాత్మకం.రాజకీయ లబ్ధి కోసమే టిఆర్ఎస్, బిజెపి విమర్శలు బీసీ జపం చేస్తున్న కేటీఆర్ మరి బిసి గణనలో ఎందుకు పాల్గొనలేదు.రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రాష్ట్రంలోని అన్ని కులాల సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ స్థితిగతులను బహిర్గతం చేసింది.అన్ని రంగాల్లో వెనుకబడిన బలహీనవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉంటుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగానే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు నిరక్షానికి గురయ్యారు.అయితే మొసలి కన్నీరు కారుస్తూ ప్రతిపక్షం టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.దేశాన్ని రాష్ట్రాన్ని అన్ని రకాలుగా కొల్లగొట్టిన బిజెపి టీఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించరు.బడ్జెట్లో రాష్ట్రానికి నయాపైసా ఇవ్వని బిజెపి ఇక్కడి బిజెపి కేంద్ర మంత్రులు , పెద్ద నాయకులు నోరు మెద పకపోవడం సిగ్గుచేటు అన్నారు .రాష్ట్రం పట్ల వివక్షత చూపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పద్ధతి మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించకుంటే ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారు.దేశంలో కులాలు మతాలు వర్గాల పేరిట విడగొట్టి లబ్ధి పొందడం బిజెపి నైజం కాగా ఆ పార్టీకి మద్దతుగా రాష్ట్రంలో టిఆర్ఎస్ మద్దతు పలుకుతోంది.ప్రజలను ఎన్ని రకాలుగా మభ్యపెట్టిన, తప్పుదోవ పట్టించిన అవినీతి అక్రమాలకు పాల్పడిన కెసిఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం అన్నారు.

---

# రామరాజు సేవలు చిరస్మరణీయం

- డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 05 :



కాంగ్రెస్ నేత రామరాజ శర్మ సేవలు చిరస్మరణీయమని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ ఆధ్వర్యంలో రామరాజ శర్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రామరాజు శర్మ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడిగా వ్యవహరించి పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆయనకు అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, రామరాజ శర్మ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నమ్మిన బంటుగా, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ అన్ని వర్గాల మెప్పు పొందినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రతి పథకాన్ని పేదలకు చేర్చడంలో ఆయన ఎంతో కృషి చేయగా, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, సుభాష్ చంద్రబోస్, షరీఫ్, సమీర్, నంగునూరి సత్యనారాయణ, గంగిశెట్టి రాజు, గాడిపల్లి శ్రీనివాస్, రామచంద్ర చారి, జగ్గయ్య గారి శేఖర్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

---



# పని కోసం వస్తే ప్రాణం పోయింది

జయభేరి, ములుగు, ఫిబ్రవరి 05 :

పని కోసం వస్తే ప్రాణాలు పోయిన ఘటన ములుగు మండలంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్, మహారాజగుర్జు జిల్లా, పనేంద్ర మండలం తాళాజుయజిత్ గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్(23) మూడు నెలల క్రితం ములుగు మండలం బండ మైలారం గ్రామంలో ఉన్న ఓ పరిశ్రమలో కూలీ పనులు చేసేందుకు వచ్చాడు. ఇక్కడే తన స్నేహితుడు ప్రకాశ్ తో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3 తేదీన ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రయినా తిరిగి రాకపోవడంతో కంగారుపడిన ప్రకాశ్ హైదరాబాద్లో ఉన్న శ్రావణ్ కుమార్ సమీప బంధువులకు సమాచారం అందించారు. అందరూ కలిసి బుధవారం బండమైలారం పారిశ్రామిక వాడలో వెతుకుతుండగా రాణికుంట చెరు వులో మృతి చెంది ఉండటాన్ని గమనించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

---

# యాదవ్ మృతి విషయంపై పోలీస్ అధికారులు త్వరగా చేదించాలి

- సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో తాటికోల్ రోడ్డు భాగ్యనగర్ సమీపంలోని వ్యవసాయ పొలం వద్ద మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే మృతుడు ఉప్పునుంతల వెంకటేష్ యాదవ్ గా కుటుంబీకులు గుర్తించారు కావున వెంకటేష్ మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబీకులు తెలియజేయడంతో పోలీస్ అధికారులు ఈ విషయం వాస్తవాలు త్వరగా చేదించాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనసేన పార్టీ ఇంచార్జ్ బంజారా సినీ హీరో చందు నాయక్ ఏం జరిగిందనే వాస్తవాలు కుటుంబ సభ్యులకు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలని పోలీస్ అధికారులకు కోరారు.

---




# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం కొత్త గొర్లివానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ సబ్బవరం ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఈ.సి.సి.ఈ. డే మరియు కమ్యూనిటీ బేస్డ్ కార్యకలాపాలు (సి.బి .ఈవెంట్) అవగాహన కార్యక్రమంలో భాగంగా సబ్బవరం ఐ.సి.డి.ఎస్(సిడిపిఓ) పి. లలిత కుమారి హాజరై తల్లులకు పూర్వ ప్రాథమిక విద్య, అంగన్వాడి కేంద్రంలో తయారుచేసిన అంకెలు, అక్షరాలు, ఆట పాట వస్తువులతో విద్యను కల్పించు విధానంపై అవగాహన కల్పించారు. తల్లులకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కలిపిస్తూ 0 నుండి 5 సంవత్సరాలు పిల్లలకు పోషకాహారం మరియు వ్యాధి నిరోధక టీకాలు గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి. లలిత కుమారి, సూపర్వైజర్ ఎస్.కె.షకీలా, అంగన్వాడి కేంద్ర నిర్వహకులు సిహెచ్ దేవి , నూకరత్నం, ఏ.ఎన్.ఎం గౌతమి, ఎమ్. ఎస్.కె యశోద, ఆశ కార్యకర్తలు ఎ. వరలక్ష్మి , ఎ.చంద్రకళ,తల్లులు హాజరయ్యారు.

---

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




జయభేరి, పరవాడ :

అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ మరియు అనిత ఆప్టికల్స్ ఆధ్వర్యంలో బుధవారం శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ అనిత ఆప్టికల్స్, పరవాడ కాటా ఎదురుగా సినిమా హాల్ జంక్షన్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి చుట్టూ పక్కల గ్రామాలు నుంచి విశేష స్పందన కనిపించింది. ఈ వైద్య శిబిరంలో మొత్తము 114 మంది పరీక్షలు చేయ్యించుకొన్నారు అందులో కంటి చికిత్స 37 మందికి అవసరం అని, 24 మందికి కళ్ళజోళ్ళు , 45 మందికి మందులు ఇవ్వడం జరిగింది అని కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె గోపికృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయబడ్డాయి అని ,శుక్లము ఆపరేషన్ కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సూచన మేరకు కాటారక్ట్ శాస్త్ర చికిత్స ( లెన్స్) ఉచితంగా అమర్చి ఆపరేషన్ చేయబడుతుందని ఈ శిబిరంలో కంటి ఆపరేషన్ కి ఎంపికైన వారిని ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్కి పంపించడం జరిగిందని ఆయన తెలియ జేశారు.

---

# సమరసత సేవా ఫౌండేషన్ మండల విస్తృత స్థాయి సమావేశం



జయభేరి, పరవాడ:

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ సబ్ పరవాడ మండలం పరవాడ పంచాయతీ సినిమా హాల్ జంక్షన్ వద్ద శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం లో మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా కన్వీనర్ మేదరమెట్ల నరేంద్ర నాద్ చౌదరి సమావేశం లో మాట్లాడుతూ దేవాలయ కేంద్రంగా భజన సత్సంగము సామూహిక హారతి గ్రామస్తులు అందరు తో కలుపు కోని సహకారం తో కార్యక్రమం చేయాలి అని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరికి ధర్మనిధి సభ్యత్వం చేయాలని,ధర్మ నిధి ప్రతీ ఒక్కరూ చేయాలని, అందరూ కలిసి ధర్మనిధి సభ్యత్వం చేయాలని అన్నారు. దేవాలయ కేంద్రంగా గ్రామ ధార్మిక జట్టు సభ్యులు సహకారం తో గ్రామంలో వున్న ప్రజలు పెద్దలు అందరూ కలిసి ధర్మనిధి సభ్యత్వం ధర్మరక్షా నిధి చేయాలని అని అన్నారు.దేవాలయ కేంద్రంగా ఏకాదశి రోజు నగర్ సంకీర్తన,ప్రతీ పౌర్ణమి రోజున సామూహిక హారతి దేవాలయం కేంద్రంగా చేయాలని సభ్యులకి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్ పెద్దపాటి కృష్ణవేణి, ధళాయి లక్ష్మి, మండలం కన్వీనర్ దాలిబోయ సంజీవరావు, గొర్లి ఎవరికినాయుడు, పైల శ్రీను, వానపల్లి అప్పలరాజు, నాలం అప్పలనాయుడు, పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

---

# కేలో భారత్ క్రీడా ఉత్సవం




జయభేరి, దేవరకొండ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో కేలో భారత్ క్రీడా ఉత్సవంలో భాగంగా ముందస్తుగా టీం టీవి ఇన్చార్జిలో, ముఖ్య కార్యకర్తల ఏబీవీపీ దేవరకొండలో నిర్వహిస్తున్న కేలోభారత్ యువజన ఉత్సవాలని విజయవంతం చేయాలని బయటకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కేలో భారత్ కన్వీనర్ యలమల హేమ సుందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కేలో భారత్ కార్యక్రమంలో భాగంగానే దేవరకొండ నగరంలో కూడా ఫిబ్రవరి 7 నుండి 9 వరకు ఈ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రీడ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, లింగాల రాకేష్, దమ్ముజు అమితేష్, గాయత్రి ఒకేషనల్ కళాశాల ప్రెసిడెంట్ సంజయ్ కృష్ణ, వంశీ, వికాస్, భరత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏపీ మంత్రిమండలి సమావేశం

జయభేరి, అమరావతి ఫిబ్రవరి 5



ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. ప్రధానంగా వైసీపీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు సర్కార్ యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.ఎస్ఐపీబీలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది.

ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు.

ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది. క్యాబినెట్ సమావేశాల్లో పలు అంశాలకు మంత్రిమండలి ఆమోదముద్ర పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




## కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

జయభేరి, పరవాడ:

కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు నష్టదాయకంగా తీసుకొస్తుంది పార్లమెంట్లో నాలుగేళ్ల క్రితం ఎటువంటి చర్చ జరగకుండా ఆమోదించారు కార్మికుల పోరాటాలతో ఇంతవరకు వాటిని నేటికీ అమలు జరపలేదు మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుండి అమలు చేయాలని కుట్రలు పన్నుతుంది లేబర్ కోడ్ లు గాని అమలు అయితే కార్మికులు పనిగంటలు పెరగడం ,జీతాలు పెంచమనే హక్కు ,కార్మికుల హక్కులు కోల్పోతారు అందు వలన కార్మికుర్గం లేబర్ కోడ్ లు రద్దుకై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాలని ,గతంలో రైతులకు నష్టదాయకమైన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడి నల్ల చట్టాలను రద్దు చేయించుకున్నారు ఆస్ఫూర్తితో కార్మిక వర్గం పోరాడి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వేతనాల కోడ్ 2019, వృత్తి భద్రత ఆరోగ్య పరిస్థితులపై కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాలపై కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020 ,ఈ కోడ్ లు అమలు జరిగితే కార్పొరేటర్ వారికి అండగా కార్మికుల శ్రమను దోచి పెట్టడానికి మరింత బానిసలుగా మారడానికి ఈ కోడ్ లు ఉపయోగపడతాయి ఈ లేబర్ కోడలు రద్దుకై కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటలక్ష్మి, ఎన్ పైడ్ లక్ష్మి, ఎం ఉమా, టీ పరదేశమ్మ, సత్యవతి, ఐద్వా నాయకురాలు పి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.




## అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు పొంచి ఉన్న మరో ముప్పు

- హెచ్1 బీ, ఎల్1 వీసాలను ఆటో రెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశం రద్దు !?

జయభేరి, న్యూ డిల్లీ, ఫిబ్రవరి 5 :

అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న విదేశీయులకు మరో భారీ షాక్ ఎదురయ్యే ముప్పు పొంచి ఉంది. హెచ్1 బీ, ఎల్1 వీసాలను ఆటో రెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని రద్దు చేయాలని ఇద్దరు రిపబ్లికన్ సెనెటర్లు తీర్మానం ప్రవేశ పెట్టారు. వర్క్ వీసాలకు ఆటో రెన్యువల్ అనేది ఇమ్మిగ్రేషన్ అమలుకు అత్యంత ప్రమాదకరమైందన్నారు. హెచ్1 బీ, ఎల్1 వీసాల గడువు పొడిగింపును పెంచుతూ బైడెన్ సర్కారు నిర్ణయం తీసుకొంది. గతంలో ఇది కేవలం 180 రోజులు ఉండగా, గత సర్కారు 540 రోజులకు పెంచింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠిన వలసల నియంత్రణ ,కఠిన వీసా రూల్స్‌కు ఇది అడ్డంకిగా మారుతుందని సెనెటర్లు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఇద్దరు తీర్మానం కూడా ప్రవేశ పెట్టారు. గత ప్రభుత్వ నిబంధనను 13 జనవరి 2025న డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఫైనల్ చేసింది.ఇది వలసదారులు, శరణార్థులు, గ్రీన్ కార్డ్ దారులు, హెచ్1 బీ, ఎల్1 వీసా దారుల భార్యలపై ప్రభావం చూపింది. భారీ సంఖ్యలో వర్క్ వీసాలపై పనిచేస్తున్న భారతీయులు లబ్ధి పొందారు. సెనెటర్లు జాన్ కెన్నడీ, రిక్ స్కాట్‌లు కాంగ్రెస్ రివ్యూ యాక్ట్ కింద జనవరి 31న బైడెన్ నిర్ణయం రద్దు తీర్మానం ప్రతిపాదించారు. నాడు కెన్నడీ మాట్లాడుతూ గత సర్కారు నిర్ణయం ప్రమాదకరమైందన్నారు. వర్క్‌పర్మిట్‌స్‌ను ఆటోమేటిక్‌గా 540 రోజులు పొడిగించేలా బైడెన్ ప్రభుత్వ నిబంధన తీసుకురావడంతో ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలును దెబ్బతీయడమే కాక, అమెరికా భద్రత కూడా ప్రమాదంలో పడుతుందని కెన్నడీ వ్యాఖ్యానించారు. సెనేటర్ స్కాట్ కూడా బైడెన్ నిర్ణయాన్ని ఖండించారు. అక్రమ వలసదారులు ఏళ్ల తరబడి అమెరికాలో ఉద్యోగాలు చేసేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలు రద్దు చేయకుండా అక్రమ వలసదారులను గుర్తించడం కష్టమని అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో పట్టుబడిన రూ.47 కోట్లు విలువైన ఫారిన్ గంజాయి



జయభేరి, న్యూ డిల్లీ, ఫిబ్రవరి 5:

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ లో మరోసారి భారీగా ఫారిన్ గంజాయి పట్టుబడింది. బుధవారం ఉదయం కస్టమ్స్ అధికారులు విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఐదుగురిని తనిఖీ చేసిన అధికారులు విదేశీ గంజాయిని గుర్తించారు. 5 ట్రాలీ బ్యాగుల్లో నింపి తీసుకొచ్చిన ఫారిన్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఐదుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. మార్కెట్ లో ఈ గంజాయి విలువ దాదాపు రూ.47 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులపై కేసు నమోదు చేసిన అధికారులు విచారణ చేపట్టారు.

## రైతులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

జయభేరి, అనంతపురం:



మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా జిల్లారైతుసంఘము అద్యక్షులు చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్లో మాదిరి ఈ సంవత్సరం కూడా రైతులకు అన్యాయం చేయడం జరిగింది ఎందుకనగా 2014 ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే వ్యవసాయ ఆదాయాన్ని 2020సంవత్సరానికి రెట్టింపు చేస్తామని వాగ్దానం చేసి అధికారములోకి రావడం జరిగింది కానీ ఇంతవరకు రైతులను ఏమాత్రం ఆదుకోవడం లేదు. ఎందుకనగా ప్రతి బడ్జెట్లో కార్పొరేట్ రంగానికి అనుకూలంగానే వ్యవహరించడం జరుగుతున్నది ఈ బడ్జెట్లో కూడ పంటలకు మద్దతు ధరలు అంశం లేదు రైతులు ప్రత్యేక సాగు చేసి అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటే వారికి రుణాలు మాఫీ చేయాలి అన్న అంశంపై కూడా ఆలోచన కూడా చేయలేదు వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని రంగాలకు అధిక నిధులు కేటాయిస్తామని ఎరువుల సబ్సిడీ నిధులు ఊసే లేదు ప్రధానమంత్రి ఫసల్ బీమా నిధులు కేటాయింపులు కోతలు, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఇచ్చే పంట రుణాలు మూడు నుండి అయిదులక్షల వరకు పెంచుతామని మాటలకే పరిమితం రైతులకు క్రెడిట్ కార్డు లుఇచ్చిన పరిస్థితి కూడా లేదు రాయలసీమ జిల్లాకు హార్టికల్చర్ హబ్ ను ఏర్పాటు చేసే నిధుల పైన ఊసే లేదు పిఎం కిసాన్ సన్మాన్ నిది 6000 నుంచి 12000 కు పెంచుతామన్న అంశం కూడా బడ్జెట్లో ప్రస్తావనే లేదు ప్రభుత్వమే వేసిన స్వామినాథన్ కమిటీ సిఫార్సులు సీ2+50 ఆధారంగా మద్దతు ధరల చేయడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కౌలు రైతులు కష్టపడి సాగుచేస్తుంటే వారికి గుర్తించి ఋణాలు,రైతు సంక్షేమఫలాలుపై ఊసేలేదు ఇప్పటికైనా రైతుల పైన ఏమాత్రం ఆదుకోవాలని చిత్తశుద్ధి ఉంటే సాగు త్రాగునీరు ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించాలి రైతులు పండించే అన్ని పంటలకు ఉచిత పంటల భీమా విధానానికి అధిక నిధులు కేటాయించాలని కేంద్రప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో రైతుసంఘము నియోజకవర్గ అద్యక్షులు, మధు యాదవ్, చేనేత మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రశేఖర్, వెంకటరెడ్డి నారప్ప, చిదంబరప్ప, తాతయ్య, రవి రెడ్డి, దుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలి

- 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, మాథ్స్, సైన్స్ బిట్ బ్యాంక్ లను అందించడం జరిగింది#

జయభేరి, దేవరకొండ :




చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 100 మంది 10వ తరగతి విద్యార్థుల కు ఇంగ్లీష్, మాథ్స్,సైన్స్ సబ్జెక్ట్ లతో కూడిన బిట్ బ్యాంక్ లను అందించడం జరిగింది, ఈ సందర్భంగా చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. చదువు ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయి కి తీసుకుని వెళ్తుంది అని ప్రతి ఒక్క విద్యార్థికి 10వ తరగతి అనేది చాలా విలువైనది కాబట్టి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, మన ఊరికి మంచి పేరు తీసుకొని రావాలి అని ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలి అని సూచించారు, అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి మార్కుల రూపంలో ఫలితాలు వెలువడిస్తున్నందున దేవరకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులలో టాప్ మార్కులు వచ్చిన విద్యార్థికి చంద్రన్న గోల్డ్ మేడల్ అందించడం జరుగుతుంది అని ఇందులో రూ. 50 వేలు నగదు ప్రోత్సాహకం, మెడల్ ప్రతి సంవత్సరం చంద్రన్న వర్ధంతి జనవరి 24వ తేదీన అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో PRR ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు బక్కయ్య, సంతోష్ రెడ్డి, గిరి లక్ష్మయ్య,వినయ్ కుమార్, పాండ్రినాథ్ అంజయ్య,,శ్రీపతి రావు , హెప్సిబా, లోక్యా నాయక్, మెర్లిన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్ చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు సాయి చంద్ర గౌడ్, అనిల్, పృథ్వి, అంజి తదితరులు పాల్గొన్నారు.




## బీసీల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై DGP కి కంప్లైంట్

- BRPS అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ పటేల్, గిరిజన సంక్షేమ సంఘం

జయభేరి, దేవరకొండ :




బీసీల పై అనుచిత వ్యాఖ్యలు (కామెంట్) చేసిన మహేష్ రెడ్డి, మల్లారెడ్డిల పై DGP కి కంప్లైంట్ ఇచ్చిన BRPS అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ పటేల్, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొర్ర లక్పతి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రామ్ నాయక్ ఉన్నారు వారు మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం, మహేష్ రెడ్డి అనే వ్యక్తి, మల్లారెడ్డి అనే వ్యక్తి మార్నింగ్ Q న్యూస్, శనార్తి తెలంగాణ లైవ్లో 136 బీసీ కులస్తులపై అనుచితంగా, అభ్యంతరకరంగా, వల్గర్‌గా వ్యాఖ్యలు(కామెంట్) చేసిన వీరిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ గిరిజన సంఘాల నాయకులతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో, తెలంగాణ డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. కోట్ల వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ.. బీసీలపై అనుచిత వ్యాఖ్యలు (కామెంట్) సోషల్ మీడియా ద్వారా బహిరంగంగా వైరల్ అయ్యాయి అని, బీసీ వర్గాలకి చెందిన మా బీసీ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి అని మహేష్ రెడ్డి, మల్లారెడ్డి వ్యాఖ్యలు(కామెంట్) కేవలం అసభ్యకరమైనవే కాకుండా, సమాజంలో వివాదాలు, చీలికలు కలిగించేలా ఉన్నాయి అని వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిజిపి ని కోరారు. కొర్ర లక్‌పతి నాయక్ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాద్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. ఇలాంటి కామెంట్లు చేయడం చాలా బాధాకరమైన విషయమని వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీలు చైతన్యమయ్యారని, 100కు 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలము మేము తలుచుకుంటే మీరు ఎక్కడ ఉంటారు ఆలోచించుకోవాలని వారికి హెచ్చరిక చేశారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



జయభేరి, దేవరకొండ :

భారతీయ జనతా పార్టీ దేవరకొండ మునిసిపల్ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజవాడ శేఖర్, మాజీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే విధంగా 12 లక్షల వరకు ఎటువంటి ఇన్కమ్ టాక్స్ కట్ట నవసరం లేదని బడ్జెట్ ప్రవేశ పెట్టడం చాలా సంతోషం కరం అని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నా రోజు పద్మ, బిజెపి సీనియర్ మాజీ ప్రధాన కార్యదర్శిలు జల్ద భాస్కర్ , సముద్రాల సహదేవ్(దేవరకొండ వాసవి క్లబ్ అధ్యక్షులు) చండీశ్వర్, రెడ్డి శంకర్ (ఫోటో స్టూడియో) చిత్రాల నాగేంద్ర, వలసాని వెంకన్న, మహిళా మోర్చా నాయకురాలు జల్దా గీతారాణి, బెలిదే మాధవి , చిలక రాజు బిక్కు,జల్లా మల్లేష్, పున్న వెంకటేష్ నేత, తిరుపతి గౌడ్, బిక్షపతి, చిత్రం ఉదయ్, సంపంగి సైదులు, జింకల రవి, బెల్లి మహేష్, నాగరాజు, తదితర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ఆరోగ్యం

- ఎమ్మెల్యే బాలు నాయక్



జయభేరి, పీఏ పల్లి :

పీఏపల్లి మండలం మేడారం గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి 12వ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఇరువురిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దైవ చింతనతో మానసిక ఆరోగ్యం కలుగుతుందని, ప్రజలందరూ తమతమ ఇష్టదైవాలను పూజిస్తూ సౌశీల్య జీవనం కొనసాగించాలని కోరారు. దేవాలయం సంస్కృతి, సంప్రదాయాల ప్రసార కేంద్రం మాత్రమే కాదు, గ్రామ ప్రజలందరిని కలిపి ఉంచే సంఘటిత శక్తి కేంద్రం కావున గ్రామాలలో ఆలయాల పునరుద్ధరణకు ప్రజలు పాటుపడాలని తెలిపారు. పాడిపంటలతో విలసిల్లే గ్రామాలపై గ్రామ దేవతల కృపా కటాక్షములు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చెన్నారెడ్డి, వైస్ చైర్మన్ సత్యం, మాజీ చైర్మన్ పోషంరెడ్డి హనుమారెడ్డి, విఠల్, నారాయణ దాసు రాము, నక్క సైదయ్య, మాజీ ఎంపీపీ నారాయణ, అంతిరెడ్డి, కృష్ణయ్య, తోటకూరి సత్తయ్య, మైబెల్లి, జాని, నారాయణ, దుగ్యాల శ్రీనివాస్ రెడ్డి, దశ్రు, శ్రీరాం, యువజన కాంగ్రెస్ నాయకులు కేతవత్ రమేష్, రొంపే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణ కేంద్రంలో PPR ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ .



# ఎన్టీఆర్ డ్రాగన్‌లో మలయాళ స్టార్ హీరో..


మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రీసెంట్ గా దేవర సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేసిన సినిమా దేవర. దేవర సినిమా రిలీజ్ అయిన తర్వాత ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ లో ఉన్నారు. ఎక్కడ చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. రాజమౌళి సినిమా తర్వాత ఎక్కడ ఫ్లాప్ పడుతుందో అని అభిమానులు ఆందోళన పడ్డారు. కానీ దేవర సినిమా హిట్ అవ్వడంతో పాటు భారీ కలెక్షన్స్ కూడా సొంతం చేసుకుంది. గత ఏడాది సెప్టెంబర్ 27న దేవర సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకుంది.. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా దాదాపు రూ. 550కోట్ల వరకు కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ వరుసగా సినిమాలను లైనప్ చేశారు. దేవర సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మొదటి భాగం విడుదలై బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఇప్పుడు సెకండ్ పార్ట్ కోసం చూస్తున్నారు ఫ్యాన్స్. అలాగే ఈ సినిమా తర్వాత బాలీవుడ్ లో వార్ 2లో నటిస్తున్నాడు తారక్. స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి ఈ సినిమాలో తారక్ నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాలో తారక్ నెగిటివ్ రోల్ లో కనిపిస్తారని టాక్ వినిపిస్తుంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనూ ఎన్టీఆర్ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. కేజీఎఫ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ప్రశాంత్ నీల్ ఆ తర్వాత సాలార్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. సలార్ సినిమాను ప్రశాంత్ రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నడు . ఇక ఈ సినిమాలతో పాటు ఎన్టీఆర్ తో సినిమాను కూడా అనౌన్స్ చేశాడు. ఈ సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ మూవీ పై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో నటిస్తున్నాడని తెలుస్తుంది. ఎన్టీఆర్ సినిమాలో టోవినో థామస్ నటిస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. సలార్ సినిమాలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎన్టీఆర్ సినిమాలోనూ టోవినో థామస్ నటిస్తున్నాడని అంటున్నారు.

# నా కోసం పాదయాత్ర చేయకండి



తనపై అభిమానులు చూపిస్తున్న అపారమైన ప్రేమ, గౌరవానికి జూనియర్ ఎన్టీఆర్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తనను కలుసుకోవాలని ఎదురు చూస్తున్న అభిమానుల ఆసక్తిని అర్థం చేసుకుని, త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగతంగా వారిని కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు తారక్. ఈ కార్యక్రమాన్ని అన్ని అనుమతులు పొందుతూ, పోలీస్ డిపార్ట్‌మెంట్, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని శాంతి భద్రతల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇంత పెద్ద సమావేశం నిర్వహించటానికి కొంత సమయం అవసరం అవుతుంది కాబట్టి, అభిమానులు ఓర్పుగా ఉండాలని కోరారు ఎన్టీఆర్. ఈ నేపథ్యంలో, అభిమానులు తనను కలుసుకోవడానికి పాదయాత్ర వంటివి చేయరాదని జూనియర్ ఎన్టీఆర్ విజ్ఞప్తి చేశారు. తన అభిమానుల ఆనందమే కాదు, వారి సంక్షేమం కూడా తనకు అత్యంత ప్రధానం అని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

# ఫ్యాన్స్ మాట పవన్ వింటారా..?



పవన్ కళ్యాణ్‌తో సినిమా అంటే ఎలా ఉంటుందో నిర్మాతలకు బాగా తెలుసు. అన్నీ తెలిసే ఆయనతో సినిమాలు చేయడానికి కమిటయ్యారు.. అడ్వాన్సులు కూడా ఇచ్చారు. ఆయన అధికారంలో లేనపుడే కాల్షీట్స్ ఎప్పుడు ఇస్తారో క్లారిటీ ఉండేది కాదు.. ఇప్పుడాయన డిప్యూటీ సిఎం.. మరో మూడు నాలుగు శాఖలు ఆయన చేతిలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో పవన్ నుంచి సినిమాలు ఆశించడం అనేది అత్యాశే అవుతుంది. అయితే ఆయన ఒప్పుకున్న సినిమాల్లో దాదాపు అన్నీ చివరి దశకు వచ్చేయడం ఒక్కటే కాస్త ఊరటనిచ్చే విషయం. అందుకే మిగిలిన సినిమాలను కూడా పూర్తి చేస్తే అయిపోతుంది కదా అనేది దర్శక నిర్మాతల భావన. అయితే ఫ్యాన్స్ నుంచి మాత్రం పవన్‌కు కొన్ని విన్నపాలు వస్తున్నాయి.. వాటిని ఎంతవరకు ఆయన తీసుకుంటాడనేది చూడాలి. తాను డేట్స్ ఇచ్చినపుడు దర్శక నిర్మాతలు యూజ్ చేసుకోలేదు అని పవన్ చెప్తున్న మాట.. కానీ ఫ్యాన్స్ మాత్రం ఆ డేట్స్ ఏవో ఇంకొక్కసారి ఇవ్వండి అన్నయ్యా.. ఈసారి పక్కా పూర్తి చేస్తారు.. మాది హామీ అంటున్నారు. పవన్ చేతిలో ప్రస్తుతం 3 సినిమాలున్నాయి. అందులో 2 దాదాపు పూర్తయ్యాయి. ఒకటి మాత్రం 10 శాతం మాత్రమే పూర్తైంది. మూడోది పక్కనబెట్టినా పర్లేదు కానీ ముందు అయితే ఆ రెండు సినిమాల్ని పూర్తిచేయాలని కోరుతున్నారు ఫ్యాన్స్.



# మంగళవారం సీక్వెల్ పై క్రేజీ అప్డేట్..

అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మంగళవారం సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆర్ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ రాజ్ పుత్ తో కలిసి తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఎక్స్ 100 సినిమాతో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే బోల్డ్‌గా నటించి మెప్పించింది పాయల్. రొమాంటిక్స్ సీన్స్ లోనూ రెచ్చిపోయి నటించింది. అలాగే మంగళవారం కూడా బోల్డ్ కంటెంట్ తో తెరకెక్కింది. ఈ సినిమాలోనూ పాయల్ మరోసారి తన బోల్డ్ యాక్టింగ్‌తో కట్టిపడేసింది. మంగళవారం సినిమా సూపర్ హిట్‌తో కావడంతో పాయల్‌కు మంచి క్రేజ్ వచ్చింది. ఈ సినిమా తర్వాత అజయ్ భూపతి కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు. పాయల్ కూడా పెద్దగా సినిమాలను అనౌన్స్ చేయలేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు మంగళవారం సినిమాకు సీక్వెల్ తెరకెక్కనుందని తెలుస్తుంది. అజయ్ భూపతీ ఇప్పుడు మంగళవారం సినిమాకు సీక్వెల్ తెరకెక్కించే పనిలో ఉన్నారని తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ఎవరు నటించనున్నారు. ఈసారి ఎలాంటి కాన్సెప్ట్ తో సినిమా ఆ ఉంటుంది అనే ఆసక్తికర చర్చ జరుగుతుంది. మంగళవారం సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అయితే ఈ సినిమా కోసం అజయ్ భూపతి మరో ఆసక్తికర కథను రెడీ చేస్తున్నారు. ఈసారి మరింత థ్రిల్లింగ్ గా ఉండేలా కథను సిద్ధం చేస్తున్నాడని తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో పాయల్ హీరోయిన్ గా చేయడం లేదు అని తెలుస్తుంది. మరో హీరోయిన్ తో సినిమా చేయాలనీ చూస్తున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. మంగళవారం సినిమా సీక్వెల్ రెడీ అవుతుందని తెలిసి అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# అందాలతో కేకపుట్టిస్తున్న యాంకర్..

బిగ్ బాస్ ఫేమ్, తెలుగు యాంకర్ స్రవంతి గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. ఈమె ఏపీలో పుట్టి పెరిగి మోడలింగ్ లోకి అడుగుపెట్టి యాంకర్‌గా తన సత్తా చాటుతోంది. పలు టీవీ ఛానెల్స్‌లో హోస్టుగా ఇంటర్వ్యూలు చేసి చివరకు జబర్దస్త్‌లో ఛాన్స్ కొట్టేసింది ఈ బ్యూటీ. ఇక జబర్దస్త్‌లో వచ్చిన ఫేమ్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్‌లోకి అడుగు పెట్టి మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ఇక జబర్దస్త్‌లో వచ్చిన ఫేమ్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్‌లోకి అడుగు పెట్టి మరింత పాపులారిటీ సంపాదించుకుంది. అయితే తాజాగా ఈ అమ్మడు చీరకట్టులో తన వయ్యారలతో కుర్రకారు మాయ చేసింది. న్యాచురల్ లుక్‌లో కనిపించి వావ్ అనిపించిది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో యాంకర్ స్రవంతి యాష్ కలర్ సారీలో సింపుల్ లుక్‌లో చేతిలో కప్ పట్టుకొని కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. దీంతో క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్



# జపాన్‌లో విడుదలకానున్న నాని సినిమా..

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వరుసగా హిట్స్ కొడుతూ దూసుకుపోతున్నాడు నాని. దసరా సినిమా నుంచి మొదలుపెట్టి హాయ్ నాని, సరిపోదా శనివారం సినిమాలతో హిట్స్ అందుకున్నాడు. నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నాడు. నాని ప్రొడక్షన్ హౌస్ లో హిట్ సినిమా సీక్వెల్స్ తెరకెక్కుతున్నాయి. అలాగే ఈసారి నాని హిట్ 3 సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. సరిపోదా శనివారం సినిమాతో నాని మంచి విజయాన్ని అందుకున్నాడు. సరిపోదా శనివారం సినిమా వందకోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక నాని ఇప్పుడు హిట్ 3 తర్వాత దసరా దర్శకుడితో మరో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే నాని సినిమా ఇప్పుడు జపాన్ లో విడుదలకు రెడీ అవుతుంది. ఈ మధ్య కాలంలో మన టాలీవుడ్ సినిమాలు జపాన్ లోనూ విడుదల అవుతున్నాయి. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమా జపాన్ లో విడుదలై మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంది. అక్కడి ప్రేక్షకులను కూడా విపరీతంగా ఆకట్టుకుంది. అంతకంటే ముందు సూపర్ స్టార్ రజినీకాంత్ ముత్తు సినిమా కూడా అక్కడ బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇక బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు కూడా జపాన్ లో విడుదలయ్యాయి. అక్కడి ప్రేక్షకులు కూడా మన సినిమాలను ఆదరిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సమయంలో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్ చరణ్ జపాన్ వెళ్లి మరీ ప్రమోషన్స్ చేశారు. మొన్నీమధ్య విజయ్ సేతుపతి నటించిన మహారాజ సినిమా కూడా జపాన్ లో విడుదలైంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com